క్లుప్తంగా

పేదలకు సొంతిల్లు ప్రభుత్వ లక్ష్యం



రాచపల్లిలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రత్తిపాడు రూరల్: పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తోందని వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను (బంకు శ్రీను) అన్నారు. రాచపల్లిలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు సారిపల్లి గంగరాజుతో కలిసి నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీల్లో రిజిస్ట్రేషన్లు చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంతిల్లు లేక అష్టకష్టాలు పడుతున్న పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్టు చెప్పారు. తద్వారా పేద ప్రజలను లక్షాధికారులను చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయం వద్ద భారీ అన్నదానం

గోకవరం: ప్రసిద్ధి చెందిన రమాసత్యనారాయణస్వామి ఆలయం వద్ద మంగళవారం భారీ అన్నదానం జరిగింది. ఆలయంలో ఉన్న ఉమా సమేత గోకర్ణేశ్వరస్వామి శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. సుమారు ఐదు వేల మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్‌రావు, అర్చకులు ఆరవిల్లి సీతారామాచార్యులు, వల్లూరి జగన్నాథశర్మ, శ్రీనివాస్‌శర్మ, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

గండేపల్లి: పౌష్టికాహారంతో శారీరక ఆరోగ్యం మెరుగు పడుతుందని సీడీపీఓ ఎం.పూర్ణిమ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మురారిలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మూడు నుంచి ఆరేళ్ల పిల్లలతో పాటు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. ఈ సందర్భంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. సూపర్‌వైజర్ నాగ పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టు భర్తీకి చర్యలు

తుని రూరల్: తుని మండలం వి.కొత్తూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)లో కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులో గెస్ట్ లెక్చరర్ కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ లలిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో ఎంఎస్సీ (కంప్యూటర్ సైన్స్), ఎంసీఏ, బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఎస్ఈటీ, ఎస్ఎల్ఈటీ, పీహెచ్‌డీ చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 16న తగిన ధ్రువపత్రాలతో కళాశాలలో సంప్రదించాలన్నారు.

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి



మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

గోకవరం: రానున్న వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించినట్టు వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు అన్నారు. కృష్ణునిపాలెం పంచాయతీలోని రాంజీపురం గ్రామంలో జల్ జీవన్ మిషన్ ద్వారా సుమారు రూ.15 లక్షలతో పది వేల లీటర్ల సామర్థ్యం ఉన్న మంచినీటి ట్యాంకు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, నాయకులు ముత్యాల శ్రీనివాస్, రౌతు జోగేశ్వరరావు, సుంకర వెంకటరమణ, నరాలశెట్టి నర్సయ్య, అంబటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

గోకవరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవీచౌక్‌లోని ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓలు బి.గౌరమ్మ, చిమ్మరాజుదొర, ఎస్టీయూ సీనియర్ నాయకుడు కేవీఎల్ జాన్‌బాబు, గుమ్మళ్లదొడ్డి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ప్రమీలారాణి తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పలువురు మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు.

పేకాట శిబిరంపై దాడి

జగ్గంపేట: గొల్లలగుంట శివారులో పేకాట శిబిరంపై ఎస్సై నాగార్జునరాజు మంగళవారం దాడి చేశారు. నలుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.18,290 స్వాధీనం చేసుకున్నారు.

సారాతో మహిళ అరెస్టు

కాట్రావులపల్లిలో సారా రవాణా చేస్తున్న చుక్క లక్ష్మి (34)ని జగ్గంపేట ఎస్సై నాగార్జునరాజు అరెస్టు చేశారు. ఆమె వద్ద 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని మంగళవారం కోర్టులో హాజరు పర్చినట్టు ఎస్సై తెలిపారు.



తునిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధారాణి, నాయకులు



శృంగవరంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ గొల్లు చినదివాణం



ఏలేశ్వరంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకల్లో నాయకులు



జగ్గంపేటలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నేతలు



శంఖవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పర్వత రాజుబాబు తదితరులు

జనం కోసం ప్రభంజనం

చితికిన బతుకులు.. ఛిద్రమైన జీవితాలు.. నానాటికీ దుర్భరమవుతున్న ఆర్థిక పరిస్థితులు. క్షణం ఓ యుగంలా మారిన ఈ బతుకు చిత్రాలు కొన్నేళ్ల కిందటివి. కష్టాల ఊబిలో కూరుకుపోయిన జనానికి మహానేత వైఎస్సార్ ఆపన్న హస్తం ఆదుకుంది. మీకు నేనున్నానంటూ బతుకుపై ఆశలు పెంచి.. ఇంటికి పెద్ద దిక్కుగా నిలిచిన ఆ మహనీయుని చలవతో జనమంతా హాయిగా ఊపిరి పీల్చుకున్నారు. జనంలో పెరుగుతున్న ఆదరణను చూసి భగవంతుడికి ఏం కన్నుకుట్టిందో, ఏమో.. ఆ పెద్దాయనను జనం నుంచి దూరం చేశాడు. ఇక మాకు దిక్కెవరంటూ.. దిక్కులు పిక్కటిల్లేలా గుండెలు బాదుకుంటున్న జనానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓ ఆశాకిరణంగా నిలిచారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా జనానికి అండగా ఉంటానని ధైర్యంగా నిలబడి.. అభాగ్యుల పాలిట జీవితాల్లో ఆనందాల కాంతులు నింపారు. ఆయన బాటలో ఎన్ని కష్టాలు కుమ్మరించినా.. జనం కోసం భరిస్తూ.. చెరగని చిరునవ్వుతో ముందుకు సాగారు. వైఎస్సార్ సీపీని ఏర్పాటు చేసి.. అభాగ్యుల జీవితాల్లో వరాల జల్లు కురిపిస్తూనే ఉన్నారు. జనం కోసం జగన్ అన్నట్టుగా ఆవిర్భవించిన వైఎస్సార్ సీపీ.. నేడు ప్రతి ఇంటా సంతోషాల హరివిల్లుగా మారింది.

- ఆపద్బాంధవుడిలా నిలిచిన వైఎస్ జగన్
- పండగలా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- దివంగత మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు



గోకవరంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లితో కలిసి కేక్ కట్ చేస్తున్న తోట నరసింహం సతీమణి తోట వాణి

తుని: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో మంగళవారం పండగలా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు ఆధ్వర్యంలో తుని శ్రీరామా సెంటర్లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ తుని పట్టణ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి జెండాను ఆవిష్కరించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకు సంక్షేమాన్ని అందించారని, ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెరికి కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం గంగాభవాని, తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, గాంధీ సత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, పార్టీ తుని మండల మాజీ అధ్యక్షుడు పోతల రమణ, జేసీఎస్ కన్వీనర్లు సకురు నాగేంద్ర నెహ్రూ, పామర్తి మహేష్, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాలు

రౌతులపూడి: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రౌతులపూడి మార్కెట్ సెంటర్‌లో పార్టీ నాయకుడు వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. శృంగవరంలో జెడ్పీటీసీ గొల్లు చిన దివాణం, ఎంపీటీసీ గాది రాజుబాబు తదితరులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకావిష్కరణ చేశారు. మెరక చామవరం, ఎ.మల్లవరం, గుమ్మరేగుల, బలరామపురం, గిడజాం, ఎస్ఎస్ పట్నం, రాజవరం, ములగపూడి గ్రామాల్లోని మహానేత వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంచారు. పార్టీ మండల కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, నాయకులు కాకి నాని, రాపర్తి రామకృష్ణ, సోమరౌతు భాస్కర్, కాకి సీతారామస్వామి, బండారు బైరాగి తదితరులు పాల్గొన్నారు.



గండేపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎంపీపీ దొరబాబు

ప్రజలకు సంక్షేమ పథకాలు

ఏలేశ్వరం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పార్టీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు పిలుపు మేరకు పార్టీ నాయకులు గ్రామాగ్రామాన పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఏలేశ్వరంలో పార్టీ నేత వరుపుల సూరిబాబు, శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సామంతుల సూర్యకుమార్, సుంకర రాంబాబు, తొండారపు రాంబాబు, జువ్విన వీర్రాజు, అడపా పార్థసారథి, పైల విజయ్‌కుమార్, కోరాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తూర్పులక్ష్మీపురంలో ఎంపీటీసీ ఇజనగిరి శివప్రసాద్, నైనాలశెట్టి బాబ్జీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు జరిగాయి.



కోటనందూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజా శ్రేయస్సే వైఎస్సార్ సీపీ లక్ష్యం

శంఖవరం: రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని ఎంపీపీ పర్వత రాజుబాబు అన్నారు. మండలంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శంఖవరంలో కార్యకర్తల నడుమ ఎంపీపీ పర్వత రాజుబాబు కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పర్వత సత్యనారాయణ, పార్టీ నాయకులు పర్వత వివేక్, పడాల దొంగబాబు, ఆచంట వెంకటేశ్వరరావు, పడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతో జనరంజక పాలన

గోకవరం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని గోకవరంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ జగ్గంపేట ఇన్‌చార్జి తోట నరసింహం సతీమణి తోట వాణి, కోడలు శ్రీనిధి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తోట వాణి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించిన అనతి కాలంలోనే ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు, అధికారంలోకి వచ్చి.. జనరంజక పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మరలా వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి, నాయకులు సుంకర వీరబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి, మండల కన్వీనర్ పాటి రాంబాబు, దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి రాంబాబు, సమ్మెటి నాని, నరాలశెట్టి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కట్టుబడి..

జగ్గంపేట: నిరుపేదలు, యువత, రైతాంగ సంక్షేమానికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. జగ్గంపేటలో మంగళవారం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసొచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపును అడ్డుకోలేవని తెలిపారు. జగ్గంపేటలో హ్యాట్రిక్ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగ్గంపేట సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు పాటి శివకుమార్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పెద్దాడ రాజబాబు, జిల్లా మైనారిటీ సెల్ కన్వీనర్ జాన్‌వెస్లీ, నాయకులు గఫూర్, గణేష్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ప్రజా సంక్షేమం : ఎంపీపీ దొరబాబు

గండేపల్లి: ప్రజా సంక్షేమం వైఎస్సార్ సీపీతోనే పెద్ద ఎత్తున జరుగుతోందని ఎంపీపీ చలగళ్ల దొరబాబు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గండేపల్లిలో పార్టీ జెండాను ఎగురవేసి, వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావంతోనే బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, సీలాద్రిరావుపేట సర్పంచ్ ములంపాక సురేష్, ఎంపీటీసీలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు. సీలాద్రిరావుపేటలో పార్టీ అభిమానులు వేడుకలు జరిపారు.

కిర్లంపూడి: కిర్లంపూడి, ఎస్.తిమ్మాపురం, శృంగరాయునిపాలెం గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పెనగంటి రాజేష్, అడారి మహేష్, పాముల చంటి, అడారి గంగబాబు, మాకా విజయకుమార్, పీలా లోవసుబ్రహ్మణ్యం, రాపేటి ప్రసాద్, కర్రి సింగరయ్య తదితరులు ఉన్నారు.

కోటనందూరు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తాండవ బ్రిడ్జి సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ లగుడు శ్రీనివాసు, తుని ఏఎంసీ వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ, పార్టీ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. నాయకులు సుర్ల రాజు, గరిశింగు దొరబాబు, కొరుప్రోలు కృష్ణ, దార్ల సూర్యచంద్ర, ఉల్లూరి శ్రీను, కురసా మల్లయ్య, రుత్తల జోగిరాజు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ



ప్రత్తిపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామిశెట్టి బులిరామకృష్ణ

ప్రత్తిపాడు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని మండల కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. సర్పంచ్ గుడాల విజయలక్ష్మి కేక్ కట్ చేశారు. బులిరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల గుండెల్లో వైఎస్సార్ సీపీ నిలిచిపోయిందని, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, డైరెక్టర్ గోళ్ల జయశేఖర్, ఎంపీటీసీ సీంద్రపు భాస్కరరావు, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఏడిద రెడ్డినాయుడు, గుడాల వెంకటరత్నం, పార్టీ నాయకులు బెహరా దొరబాబు, చెలంకూరి రామకృష్ణ, గుడాల వెంకటరత్నం, కట్టమూరి కొండబాబు, వాసా లవకుశ, ఆచంట రాంబాబు, జేసీఎస్ ఇన్‌చార్జి గొల్లపల్లి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎ.మల్లవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వైఎస్సార్ సీపీ నాయకుడు కాకి నాని

రౌతులపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎ.మల్లవరం సచివాలయం వద్ద ఎంపీడీఓ ఎం.ప్రేమసాగర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ శిబిరాన్ని వైఎస్సార్ సీపీ నాయకుడు కాకి నాని ప్రారంభించారు. వైద్యాధికారి సరోజ, ప్రత్యేక వైద్యులు కిరణ్ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మొత్తం 225 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేసినట్టు ఎంపీహెచ్ఎస్ మురళి తెలిపారు. వీరిలో సాధారణ విభాగాలకు సంబంధించి ముగ్గురిని, నేత్ర విభాగానికి సంబంధించి ఒకరిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ జనరల్ ఆస్పత్రికి తరలించారు. సర్పంచ్ చిందాడ పెదరాజు, ఎంపీటీసీ బొడ్డు రాజు, మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు నాకిరెడ్డి పెద్దాపురం, పార్టీ యువ నాయకుడు బొడ్డు నాని తదితరులు పాల్గొన్నారు.

లోవ కొత్తూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

తుని రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని లోవ కొత్తూరు గ్రామంలో మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ లంక వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులను అందజేశారు. తేటగుంట పీహెచ్‌సీ వైద్యాధికారుల పర్యవేక్షణలో సేవలందించారు. ఎంపీడీఓ పి.రవికుమార్, నాయకులు లంక కృపానందం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమాన్ని చూసి ఓటెయ్యండి

గడప గడపకూ మన ప్రభుత్వంలో తోట వాణి



కృష్ణునిపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్న తోట వాణి, శ్రీనిధి

గోకవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందాయని, ఈ సంక్షేమాన్ని చూసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సీఎం చేయాలని పార్టీ జగ్గంపేట ఇన్‌చార్జి తోట నరసింహం సతీమణి తోట వాణి అన్నారు. కృష్ణునిపాలెం పంచాయతీ పరిధిలో మంగళవారం సాయంత్రం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కోడలు శ్రీనిధి, పార్టీ శ్రేణులతో కలిసి కృష్ణునిపాలెం, కొత్తూరు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును, మౌలిక వసతులను తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహంను, సీఎంగా జగన్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ సుంకర శ్రీవల్లి, సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి, సైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, మండల కన్వీనర్ పాటి రాంబాబు, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, రౌతు జోగేశ్వరరావు, సమ్మెటి నాని పాల్గొన్నారు.


శాంతిభద్రతలకు సహకరించాలి



ఏలేశ్వరంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ శేఖర్‌బాబు

ఏలేశ్వరం: వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ శాంతిభద్రతలకు సహకరించాలని సీఐ శేఖర్‌బాబు కోరారు. పట్టణంలో మంగళవారం ఎస్సై జి.సతీష్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి మీదుగా పోలీసులు కవాతు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలు, శాంతి భద్రతలపై స్థానిక బాలాజీచౌక్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఎటువంటి కేసులు నమోదైనా జీవిత కాలం పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరిగాల్సి వస్తుందన్నారు. అల్లర్లకు దూరంగా ఉండి, ఓటుహక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.


మురారి వద్ద చెక్‌పోస్ట్



మురారి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు

గండేపల్లి: కాకినాడ జిల్లా సరిహద్దు గ్రామమైన గండేపల్లి మండల మురారి శివారు హైవేలో మంగళవారం చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్టు ఎస్సై ఎస్ రామకృష్ణ తెలిపారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, పటిష్ట భద్రత కోసం ఈ చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్టు వివరించారు. జగ్గంపేట సీఐ ఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో చెక్‌పోస్టు వద్ద రేయింబవళ్లు వాహనాల తనిఖీ కొనసాగుతుందన్నారు.


గ్రామ సచివాలయాలతో సుపరిపాలన



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న పద్మలత

తొండంగి: పల్లెల్లో సుపరిపాలన అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాలను ప్రవేశపెట్టారని జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత అన్నారు. మంగళవారం ఏవీ నగరంలో గ్రామ సచివాలయ భవనాన్ని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొయ్యా మురళితో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఆశయాన్ని గ్రామసచివాలయం, గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా సాధించారన్నారు. అన్ని రకాల ప్రభుత్వ సేవలు సచివాలయంలోనే ప్రజలకు అందుతున్నాయన్నారు. సంక్షేమంతో కూడిన సుభిక్ష పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా దాడిశెట్టి రాజాను అఖండ మెజార్టీతో గెలిపించి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పసపులేటి సతీష్, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు గాబు రాజు, పార్టీ కన్వీనర్ బద్ది నూకరాజు, పార్టీ మత్స్యకార విభాగం తుని నియోజకవర్గ కన్వీనర్ మేరుగు ఆనందహరి, దడాల విజయ్, మండల సమన్వయ కమిటీ సభ్యుడు బెక్కం చంద్రగిరి, సర్పంచ్ కొయ్యా జగదీశ్వరి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

జగన్ కోసం అన్నవరానికి పాదయాత్ర



గంగాధరరావుతో కలిసి పాదయాత్రలో పాల్గొన్న పార్టీ నాయకులు

గోకవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాలని కోరుతూ కృష్ణునిపాలెం పంచాయతీ ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు అన్నవరం వరకూ పాదయాత్ర చేపట్టారు. పార్టీ నాయకుడు నందూరి గంగాధరరావు ఆధ్వర్యంలో ఆయన కుమారులు సీతారాం, సాయిరాం మంగళవారం ఉదయం కాలనీ నుంచి ఈ పాదయాత్ర ప్రారంభించారు. గంగాధరరావు మాట్లాడుతూ ఐదేళ్ల పాటు జనరంజక పాలన అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ సీఎం కావాలని, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్, జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహం విజయం సాధించాలని ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, నాయకులు సుంకర వీరబాబు, ముత్యాల శ్రీనివాస్, రౌతు జోగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, సుంకర వెంకటరమణ, ఖుషిబాల, కముటి ప్రసాద్, దేవరపల్లి వీరబాబు, వెంకటరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి

జగ్గంపేట: ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నను గెలిపించుకోవడానికి పార్టీ శ్రేణులు బూత్ స్థాయి నుంచే సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. గోవిందపురం, కాండ్రేగుల గ్రామాల్లో మేము సిద్ధం– మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ కలిగిన లబ్ధిని వివరించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ నేతలు అత్తులూరి సాయిబాబు, కరుటూరి వీర్రాజు, గెద్దం వెంకటేశ్వరరావు, వరుపుల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేలో పోస్టులను భర్తీ చేయాలి

తుని: రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్ కార్యదర్శి ఎం.లీల డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రైల్వే కల్యాణ మంటపంలో ఎస్ఆర్ఎంయూ సర్వసభ్య సమావేశం సంఘ డివిజన్ అధ్యక్షుడు ఎస్.రామగుప్తా ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన లీల మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు జీఎస్ శ్రీనివాస్, సుధాకర్, కె.శరత్‌బాబు, రామారావు, తాతారావు, ముత్యాల నాయుడు, సలీమ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.